





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
శనివారం 17 మే 2025

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

## : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


- రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.
- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలి.
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్.

మిగతా 4లో



# రైతన్నలు... జర భద్రం

- మార్కెట్లో విచ్చలవిడిగా దొరుకుతున్న నకిలీ విత్తనాలు
- మరో 15 రోజుల్లో వానాకాలం ప్రారంభం
- విత్తనాలు తీసుకునే ముందు జాగ్రత్తలు పాటిస్తే ఉత్తమం
- అప్రమత్తతతోనే నకిలీలకు అడ్డుకట్ట
- రసీదులు ఖచ్చితంగా తీసుకోవాలని అధికారుల సూచన



మిగతా 2లో

# సామాజిక బాధ్యతగా విద్యాభివృద్ధికి కృషి చేయాలి

## : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- ఉన్నత చదువులకు విద్యార్థులను ప్రోత్సహించాలి
- పదవతరగతి లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా చూడాలి
- ప్రణాళికా బద్ధంగా విద్యా బోధన జరగాలి
- అనుమతులు లేని హాస్పిటల్స్ ను సీజ్ చేయాలి
- లూజ్ విద్యుత్ లైన్లను సరిచేయాలి
- డబల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలి
- యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి
- రోడ్డు కు ఇరువైపులా రెండు వరుసల మొక్కలు నాటాలి






మిగతా 5లో

# రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మిగతా 8లో

# రైతన్నలు.. జర భద్రం

**- మార్కెట్లో విచ్చలవిడిగా దొరుకుతున్న నకిలీ విత్తనాలు**
**- మరో 15 రోజుల్లో వానాకాలం ప్రారంభం**
**- విత్తనాలు తీసుకునే ముందు జాగ్రత్తలు పాటిస్తే ఉత్తమం**
**- అప్రమత్తతతోనే నకిలీలకు అడ్డుకట్ట**
**- రసీదులు ఖచ్చితంగా తీసుకోవాలని అధికారుల సూచన**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : వానాకాలం ముందుగానే వస్తుండటంతో రైతులు పంట పొలాలను దుక్కి దున్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నెల 27 నుంచి నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. జూన్ మొదటి వారంలో వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రైతులు విత్తనాలు కొనడానికి సిద్ధమవుతున్నారు. అయితే కొనేముందు తగిన జాగ్రత్తలు తీసుకుంటే నకిలీ విత్తనాలకు చెక్ పెట్టవచ్చు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా పంట దిగుబడి, కాలం వృథా అయ్యే ప్రమాదంతో పాటు అన్నదాతలు అప్పుల పాలవ్వడం ఖాయం. అందుకే విత్తనాలు కొన్న రైతులు ఖచ్చితంగా రసీదు, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం అలవాటు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. రైతులకు వానాకాలం ముందుగానే వస్తుండటంతో సీజనకు ముందుగానే పంట పొలాలను దుక్కిదున్ని సిద్ధం చేసు కుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆకాల వర్షాలు కురవడంతో మంచి పదును అవుతుండటంతో దుక్కులు దున్నేస్తు న్నారు. అయితే మే 27 నుంచి నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయని వాతావరణ శాఖ మంచి శుభవార్త చెప్పింది. ఈ క్రమంలో అవి రాష్ట్రానికి చేరుకోవడానికి జూన్ మొదటి వారం కావచ్చు. జూన్ మొదటి వారంలో వానాకాల సీజన్ ప్రారంభం అవుతుంది. ఈ నేపథ్యంలో రైతులు విత్తనాలు కొనడానికి మార్కెట్లకు వెళుతూ ఉం టారు. అయితే కొనేముందు వారు తగిన జాగ్రత్తలు తీసుకుంటే నకిలీ విత్తనాలకు కళ్లెం వేయొచ్చు. ఏ మాత్రం ఏమరు పాటుగా ఉన్నా పంట దిగుబడి, పంట కాలం కాలం వృథా వృథా అయ్యే అయ్యే ప్రమాదంతోపాటు ప్రమాదంతో: రైతు అప్పులపాలు అవ్వడం ఖాయం.

**కమీషన్ల కక్కుర్తిలో...** పల్లెల్లో అనధికారికంగా విత్తనాలు అమ్మే వారు కమీషన్ల కక్కుర్తిలో రైతు లకు నకిలీ విత్తనాలను అంటగడతారు. గత మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఉంది. కొందరు రైతులు ఓ పత్తి విత్తన కంపెనీ నుంచి ఫౌండేషన్ తీసుకుని సాగు చేసిన వారికి చేదు అనుభవం ఎదురైంది. వరి విత్తనాల్లో కంకి బయటకు వచ్చే దశలో కానీ దాని స్వరూపం బయటపడదు. మొక్కజొన్న, వేరుశెనగ పంట పూర్తయితే కానీ నకిలీ వల్ల జరిగిన నష్టం రైతుకు అర్థం కాదు. ముఖ్యంగా పత్తి, వరి, మిరప, మొక్కజొన్న వంటి విత్తనా ల్లో నాసిరకం హవా ఎక్కువగా సాగు తోంది. అందుకే విత్తనాలు కొన్న రైతులు కచ్చితంగా రసీదు, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం అలవాటు చేసుకోవాలని వ్యవ సాయశాఖ అధికారులు హెచ్చరిస్తుంటారు.

**ఇవి తప్పనిసరి తెలుసుకోవాలి**

లైసెన్స్ ఉన్న అధీకృత దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలి. విత్తన మొలకశాతం సరిగా ఉందో లేదో చూసు కోవాలి. విత్తన ప్యాకెట్లపై లాట్ నంబర్, ప్యాకింగ్ తేదీ, లేబుల్ తదితరాలను పరిశీలిస్తూ ఉండాలి. కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు తప్పనిసరిగా తీసు కోవాలి. విత్తన ప్యాకెట్లపై క్యూఆర్ కోడ్ ఉంటుంది. దాన్ని మొబైల్ స్కాన్చేస్తే విత్తనాలకు సంబంధించిన పూర్తి వివ రాలు అనేవి ఆన్లైన్లో ప్రత్యక్షం అవు తాయి. నాటే కంటే ముందే కొన్ని విత్తనా లు తీసుకొని మొలక శాతం పరీక్షం చుకోవాలి. ముఖ్యంగా విత్తన సంచులు, రసీదులను భద్రపరుచుకోవడం మం చిది. తెలిసిన షాపులో విత్తనాలు కొంటే ఇంకా మంచిది.

# రామనామ స్మరణతో మారు మ్రోగిన పురవీధులు



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పురవీధులన్నీ హనుమాన్ భక్తులచే రామనామ స్మరణతో మారు మ్రోగాయి .గురువారం రోజు రాత్రి స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలోని హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా పూలమాలలతో అలంకరించి హనుమాన్ స్వాములు భక్తి పాటలతో , జై శ్రీరామ్ నినాదాలతో హనుమాన్,రామ నామస్మరణతో గ్రామంలోని పురవీధుల గుండా హనుమాన్ స్వామి శోభయాత్ర నిర్వహించారు. గ్రామంలోని భక్తులు ప్రజలు శోభయాత్రలో పాల్గొని స్వామివారి శోభయాత్రను తిలకించారు .అలాగే హనుమాన్ స్వామి వారికి మహిళలు మంగళ హారతులతో స్వామిని దర్శించుకొని కొబ్బరికాయలతో మొక్కులు చెల్లించుకున్నారు. పులిహోర ప్రసాదాన్ని స్వీకరించారు. దీపాల వెలుగుల కాంతుల్లో హనుమాన్ ఉత్సవ విగ్రహం మెరిసిపోతూ ఉండగా ఆకాంతుల వెలుగుల్లో హనుమాన్ స్వాములు స్వామివారిని స్మరించుకుంటూ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల వికాసం

## -ప్రభుత్వ బడిలో అన్ని సౌకర్యాలు ఉచితమే - మగ్ధుంపూర్ లో మందస్తు బడి బాట



నంగునూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని తల్లిదండ్రులను మగ్ధుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ కోరారు. ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మగ్ధుంపూర్ గ్రామ చావిడి వద్ద ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు మగ్ధుంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాదరెడ్డి అధ్యక్షతన గ్రామ చావిడి వద్ద జరిగిన పేరెంట్ టీచర్ల సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి శుద్ధి చేసిన తాగునీరు(మినరల్ వాటర్) అందుబాటులో ఉంటుందని చెప్పారు. డిజిటల్ తెరపై విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల శారీరక మానసిక వికాసం జరుగుతుందన్నారు. ప్రతి నెల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిపై చర్చిస్తామని చెప్పారు. ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే టీచర్లు అనుభవజ్ఞులని, నైపుణ్యం కలిగిన బోధన అందిస్తారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతోపాటు, శారీరక మానసిక వికాసానికి దోహదం చేసే క్రీడలకు ప్రాధాన్యతను ఇస్తారని తెలిపారు. దాతల సహకారంతో విద్యార్థులకు అదనపు సౌకర్యాలు అందుతాయని వివరించారు. ఈ సమావేశంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు బదిలీ సర్టిఫికెట్లు, బోనఫైడ్ సర్టిఫికెట్లు గ్రామస్తుల పెద్దల చేతుల మీదుగా అందించారు. ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, కల్లూరి నర్సింలు, ఎం.డి.రఫీక్, విజయలక్ష్మి, లీల, కవిత తమ పాఠశాలలో నిర్వహించే బోధనా కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు వాసరి యాదమల్లు, బట్ట బాలరత్నం, బండారు రంజిత్ రెడ్డి, అచ్చిన మల్లయ్య, మంత్రి కొమురయ్య, పలారపు పరమేశ్వర్ రెడ్డి, మయోజు వెంకటేశం, పాలెపు శ్రీనివాస్ గౌడ్, పోతిరెడ్డి రాములు, బోనాల మధు, పాలెపు లచ్చా గౌడ్, పలారపు భాస్కర్ రెడ్డి, అచ్చిన సత్తయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేడు కొండాపూర్ లో మంత్రుల పర్యటన

కొండాపూర్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పైలెట్ ప్రాజెక్టు, రెవెన్యూ సదస్సు, సమీక్ష సమావేశానికి రేపు 17-5-2025 నాడు సాయంత్రం 3 గంటలకు కొండాపూర్ మండలములోని కొండాపూర్ గ్రామానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ . రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి . జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ డిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి %ు+××జ% చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి విచ్చేయనున్నారు.కావున సంగారెడ్డి నియోజకవర్గంలోని నాయకులు ,కార్యకర్తలు, మహిళా విభాగం, ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్ అన్ని విభాగాల వారు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆత్మ కమిటీ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు వై ప్రభు కోరారు.

## తూప్రాన్ లో పోలీసులు చెక్ పోస్ట్ ఏర్పాటు



తూప్రాన్ మేజర్ న్యూస్ : బక్రీద్ పండుగ సందర్భంగా తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు రెండు రోజుల నుంచి హైవే టోల్ ప్లాజా వద్ద పోలీసులు ఏర్పాటు చేశారు. ఆవులు. మూగజీవాలు తరలించకుండా అక్రమ రవాణా చేయకుండా ఏర్పాటు చేసినట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తాహసిల్దార్ సుజాత



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల కేంద్రం మరియు తిప్పారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తాహసిల్దార్ సుజాత పరిశీలించారు. ఈసందర్భంగా ఇంత వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు,రైస్ మిల్లులకు తరలించిన వివరాలు మద్దతు ధర చెల్లించిన వివరాలు మొదలగు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడ్ల తేమ శాతం పరిశీలించి లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి



కొండాపూర్ మేజర్ న్యూస్:అనంతసాగర్. కుతుబ్షాయిపేట లో భూభారతి దరఖాస్తుల స్వీకరణ భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతిలో రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులు తక్షణమే అందజేసే వెంటనే పరిష్కారం చూపిస్తామని భూభారతి పైలెట్ ప్రాజెక్టు తహసీల్దార్ రవీందర్, . శుక్రవారం అనంతసాగర్ కుతుబ్షాయిపేట లో భూ భారతిపై అవగాహన సదస్సు కల్పించి రైతుల నుండి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జుబేర్, ఆర్ ఐ రాంచందర్, పంచాయితీ కార్యదర్శి ఇందిర, కాంగ్రెస్ నాయకులు గురు రాజ్. అనిల్ కుమార్. జైపాల్, రైతులు తదితరులున్నారు.

# అసంఘటిత సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ పై

## అవగాహన సమావేశం నిర్వహించిన ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ వంశీ



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలక సంఘ పరిధి లో అసంఘటిత సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ రంగ నాణ్యత ప్రమాణాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న బృహత్తర పథకం ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం పి ఎం ఎఫ్ ఎం ఇ. ఈ పథకానికి సంబందించి సూక్ష్మ ఆహారశు ద్ధి పరిశ్రమల ఏర్పాటు కోసం పరిశ్రమ ప్రాజెక్ట్ వ్యయంలో 35% వరకు రుణ అనుసందాన రాయితీ గరిష్టంగా రాయితీ పరిమితి పది లక్షలు. కల్పించబడుతుందని లబ్ధిదారులు ప్రాజెక్ట్ వ్యయంలో 10% వాటాను చెల్లించగలిగే సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. ఇందుకు గాను పట్టణ ప్రాంత ప్రజలలో అవగాహన కల్పించి ఈ బృహత్తర పథకం ద్వారా స్వయం ఉ పాధి పొందుటకు గాను ఆసక్తి గలవారినుండి దరఖాస్తులు స్వీకరించుటకు ఈ కార్యాలయ మెప్మా విభాగము వారికి పరిశ్రమల శాఖ తెలంగాణ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ వంశీ శుక్రవారం రోజున సమావేశము ఏర్పాటు చేసి ఈ పథకం గురించి క్లుప్తంగా వివరించినారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ మేనేజర్ శ్రీనివాస్ యూనియన్ బ్యాంకు మేనేజర్ తేజస్ ఎంటర్ప్రైస్ నుండి సంజీవ్ రెడ్డి మెప్మా టి ఎం సి సరిత అర్ పి లు పాల్గొన్నారు.

# ఎల్సీవేర్ ఇంటర్నేషనల్ జర్నల్లో ప్రచురితమైన డాక్టర్ బండి శ్రీకాంత్ పరిశోధన

## - బెస్ట్ క్యాన్సర్ పై జరిపిన పరిశోధనకు గాను ప్రముఖ జర్నల్లో ప్రచురణ



సిద్దిపేట:మేజర్ న్యూస్:సిద్దిపేట మండలం రావు రూకుల గ్రామానికి చెందిన డాక్టర్ బండి శ్రీకాంత్ బ్రెస్ట్ క్యాన్సర్ పై చేసిన పరిశోధన ప్రముఖ ఇంటర్నేషనల్ సైన్స్ జర్నల్ ఎల్సీవేర్ లో ప్రచురితమైంది.ప్రస్తుత సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న క్యాన్సర్ ను పరిశోధనాంశంగా ఎంచుకొని రీసర్చ్ గావించాడు శ్రీకాంత్.నేటి సమాజంలో స్త్రీలలో తరచుగా వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్ కు కారణమైన క్యాన్సర్ సెల్స్ ను నిర్మూలించేందుకు కావాల్సిన డ్రగ్స్ పై పరిశోధన జరిపాడు. సినర్జిటిక్ ఇంద్యాన్స్మెంట్ ఆఫ్ ప్రోగ్రామ్ సెల్ డెత్ ఇన్ బ్రెస్ట్ క్యాన్సర్ సెల్ లైన్ అండ్ మైక్రోబియల్ గ్రౌత్ ఇన్హేబిషన్ బై మిథైల్ సెల్యూలోస్ బ్లెండెడ్ పాలిమెట్రిక్ నానో ఫైబర్ మాట్స్ త్రో కంట్రోల్ డ్రగ్ రిలీజ్ అంశంపై పరిశోధన గావించాడు. తన పరిశోధనా విషయం ప్రముఖ ఎల్సీవేర్ జర్నల్ నుంచి యాక్సెప్టెన్సీ వచ్చిందని ఎల్సీవేర్ జర్నల్ కు చెందిన ఇంటర్నేషనల్ జనరల్ ఆఫ్ బయోలాజికల్ మాక్రోమాలిక్యుల్స్ లో తన పరిశోధన పత్రం ప్రచురితమైంది. ప్రపంచంలోనే ప్రముఖ సైంటిస్టులు తమ పరిశోధనా పత్రాలను ఎల్సీవేర్ జర్నల్లో ప్రచురిస్తారని ప్రపంచంలోనే అతి ముఖ్యమైన ఈ సైన్స్ జర్నల్ లో శ్రీకాంత్ పరిశోధన ప్రచురితమైనందుకు ఉస్మానియా యూనివర్సిటీ జువాలజీ సీనియర్ ప్రొఫెసర్ మాధవి,యూనివర్సిటీ అధ్యాపకులు, మిత్రులు,గ్రామస్తులు తదితరులు శ్రీకాంత్ కు అభినందనలు తెలియజేశారు.

# రేషన్ సరఫరా లో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు

## : చిన్న శంకరంపేట తహశీల్దార్ అబ్దుల్ మన్నన్




చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : రేషన్ సరఫరాలో అవకతవకలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న శంకరంపేట తహ శీల్దారు అబ్దుల్ మన్నన్ హెచ్చరించారు శుక్రవారం ఆయన తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రేషన్ డీలర్ల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం ఇతర సరుకుల పంపిణీ లో జాప్యం చేయకూడదని సూచించారు పౌర సరఫరాల శాఖ నియమాలు క్రమం తప్పకుండా పాటించాలని ప్రజల కు అందుబాటులో ఉండి సన్న బియ్యం తదితర సరుకులు సక్రమంగా సరఫరా చేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో మండల పరిధి లోని వివిధ గ్రామాల రేషన్ దుకాణ డీలర్ లు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాలను పరిశీలించిన

# మండల ఎమ్మెస్ఓ అనిల్ ఎంపీడీవో సంగ్రామ్

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ వివిధ గ్రామాలలో మురికి కాల్వలను మంచినీటి సౌకర్యాలను నర్సరీ శానిటైజ్ భద్రత ను నాగదర్ గ్రామంలో శుక్రవారం పరిశీలించిన ఎమ్మెస్ ఓ అనిల్ ఎంపీడీవో సంగ్రామ్ అలాగే గ్రామ పంచాయతీ రికార్డు పరిశీలించి గ్రామములో శానిటేషన్ శుభ్రత మీద అక్కడ అక్కడ అన్ని ఎస్సీ బీసీ కాలనీలన్ని తిరిగి వేసవికాలం ప్రతి కాలనీలో



వాటర్ ఇబ్బందులు ఉండకుండా తెలుయనుకోవడం జరిగింది తగు చూచనలు సలహాలు గ్రామపంచాయతీ సెక్రటరి కి చెప్పడం జరిగింది



గ్రామంలో ఉదయం 7నుండి ఎన్ఆర్ఈజీఎస్ పని చేయదానికి తెలుపుతూ మరియు సమయానికి లేబర్ పనులకు హాజరు కావాలని వారు తెలిపారు అలాగే ఎంపీడీవో సంగ్రామ్ మాట్లాడుతూ జూన్ 2 నుండి అన్ని గ్రామ పంచాయతీలలో హరితహారం పనులు మొక్కలు నాటడం ఉంటుంది దానికి కావలసిన ప్లాన్ తయారు చేసుకోవాలని గ్రామపంచాయతీ సెక్రటరీలకు తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామానికి చెందిన సంగెం దత్తు రెడ్డి హైదరాబాద్ బీరంగూడలో నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి శు క్రవారం హాజరై వారికి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతురు బిఆర్ఎస్వి స్టేట్ జనరల్ సెక్రెటరీ శ్రేయ రెడ్డి, ఈ కార్యక్రమంలో వారి వెంట అంజి రెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### నూతనంగా నిర్మించిన భవాని మాత సేవలాల్ మహారాజ్ విగ్రహం ప్రతిష్ఠాపన కార్యక్రమానికి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ కు ఆహ్వానం



నిజాంపేట మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామ పరిధిలోని బల్యాంచెల్క తండా గ్రామపంచాయతీ పరిధిలోని చందర్ నాయక్ తండలో నూతనంగా నిర్మించిన భవాని మాత సేవలాల్ మహారాజ్ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమానికి జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ ని శుక్రవారం కలిసి ఆహ్వానించిన తండా వాసులు దానికి సానుకూలంగా స్పందించి కచ్చితంగా వస్తానని చెప్పిన జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ ఈ కార్యక్రమంలో వారి వెంట తాండా నాయక్ తుకారాం నాయక్, కార్భరి తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేటలో బడిబాట కార్యక్రమం




రామాయంపేట మేజర్ న్యూస్ రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో బడిబాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మే-రకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సేవలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ కరపత్రాలు ఆవిష్కరించారు. ప్రభుత్వ బడుల్లో అందుతున్న ఉచిత విద్య, నాణ్యమైన భోజనం, పుస్తకాలు, యూనిఫాంలో పంపిణీ తదితర అంశాలను గ్రామంలో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట ఎంపీపీ ఎస్ హెచ్ఎం సావిత్రి, ఉపాధ్యాయులు రాంచంద్రారెడ్డి, సాయి చందర్, పంచాయతీ కార్యదర్శి సరితా దేవి, మాజీ ఉపసర్పంచ్ గంగాధర్, మరియు శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

17 medak 4_Layout 1 16-05-2025 22:31 Page 1



# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

## : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....యాసంగి సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని లిరాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలి అన్నారు.శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి లిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి. ఎస్. చౌహాన్ లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలి ధాన్యం కొనుగోళ్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లిఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు తో కలిసి జిల్లా కలెక్టర్ ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 57 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ, 70 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తుందని, వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓపీఎంఎస్ లో నమోదు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు. రానున్న 15 రోజులు ఎంతో కీలకమని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్ లను సరిపడా అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్ లు, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాల్లో అవసరమైతే ఇంటర్మీడియరీ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు.అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలన్నారు. లిరైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని మంత్రి, జిల్లాల కలెక్టర్లకు సూచించారు. జనవరి 26, 2025 తరువాత రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు.మీ-సేవా కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి వెల్లడించారు.అనంతరం లిరాష్ట్ర ప్రధాన కార్యదర్శిలి మాట్లాడుతూ.. ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిత్యం కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదు-రయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.తదనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన



కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ. 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామన్నారు.ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు.గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన నకిలీలను, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు.

ఈ వీడియో సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ కు రెండు నెలల జీతం

**- ముఖ్య అతిథి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి**

**- వీరుల గురించి పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే ముఖ్య వక్త అప్పాల ప్రసాద్**





సిద్దిపేట:మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో గత 21 రోజులుగా నిర్వహించిన సంస్కృతి సమ్మర్ క్యాంపు-2025 ముగింపు కార్యక్రమానికి శుక్రవారం రోజున ముఖ్య వక్తగా సామాజిక సమరసత వేదిక తెలం గాణ ప్రాంత సంఘటన మంత్రి అప్పల ప్రసాద్,ముఖ్య అతిథిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 130 మంది చిన్నారులు ఈ సమ్మర్ క్యాంప్ లో వారు నేర్చుకున్న కరాటే,కర్ర సాము,యోగ ఆసనాలు,సంగీతం,భరతనాట్యం, చెక్కభజన,డంబెల్స్,యోగిచాప్ ల విద్యను ప్రదర్శించారు.అనంతరం ముఖ్య వక్త అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకి సంస్కారాలు అందివ్వడానికి తల్లిదండ్రుల దగ్గర ఒక సిలబస్ ఉండాలన్నారు. టెర్రరిస్టుల అంతం,భారతదేశం పంతం అయిందన్నారు.తమ వద్ద అణ్వాయుదాలున్నాయని ప్రపంచాన్ని వేదిస్తున్న టెర్రరిస్టు దేశమైన పాకిస్తాన్ ని కూడా నియంత్రించే సామర్థ్యం మన భారతదేశానికి ఉందని ప్రపంచానికి చాటి చెప్పగలిగామని ఇంతటి శక్తి సామర్ధ్యాలు కేవలం భారతదేశం యొక్క సంస్కృతి, సాంప్రదాయాల వల్లనే సాధ్యమైందని తెలిపారు.మన పిల్లలకి సంస్కారాలు నేర్పించడానికి మన దగ్గర ఖచ్చితమైన సిలబస్ ఉండాలని ప్రతిరోజు కనీసం ఒక గంట సేపు తల్లిదండ్రులు పిల్లలతో కూర్చుని మాట్లాడాలని,ఆటలు ఆడుతూ,పిల్లలతో కలసి సమయం గడుపుతూ రోజులో కనీసం ఒక్క పూటైనా కుటుంబంలో అందరూ కలిసి భోజనం చేయాలని అప్పుడే పిల్లలకు సరైన సంస్కారాలు అందుతాయన్నారు.ముఖ్య అతిథి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిరాలు దేశ సంస్కృతికి,ప్రగతికి పట్టుకొమ్మలు అని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఎంతైనా ఉందని చెబుతూ తనవం తుగా తన రెండు నెలల జీతం పూర్తిగా శ్రీ సరస్వతీ శిశుమందిర్ నిర్వాహ కులకు అందజేస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శిశుమందిర్ ప్రధా నాచార్యులు మోతుకు నరేష్ కుమార్,పెద్ది వైకుంఠం,బొంతపల్లి శ్రీనివాస్ రావు,ప్రబంధకారిణి సభ్యులు, విద్యార్థినీ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా చేయడమే మాలక్ష్యం

## : ఎంఈఓ,బచ్చలి సత్తయ్య



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ కార్యక్రమంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పలుఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఏపీఓ,మహిళ స్వయం సహాయక సంఘ సభ్యులు, సీసీలు,వివోఏలు,వివోలో, ఏఏపిసి చైర్మన్లు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ,సమాజంలోని అందరికీ చదవడం,రాయడంలో అక్షరాసులుగా తీర్చిదిద్దడం కోసం ఈకార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని దీనిలో మనమంతా కలిసి అన్ని వయసుల వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దాలన్నారు. సమాజంలో అభివృద్ధికి పునాది అయిన అక్షరాస్యత సంఖ్యాశాస్త్రంలపై దృష్టి సాధించాలన్నారు. ప్రభుత్వం ఏర్పరిచిన కార్యక్రమాన్ని అందరూ చదువుకునేలా కృషి చేయాలన్నారు. ఉల్లాస్ అనేది అందరికీ జీవితకాల అభ్యాసమని పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులతో పదోతరగతి వరకే చదివి నిలిపివేసిన వారు ఆపై చదువులు సైతం నిలిపివేసిన వారు ఓపెన్ స్టడీ సిస్టంలో పూర్తి చేయవచ్చని ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కొనేలా సహకారం అందించాలని సూచించారు.ఈనెల 25 వరకు గ్రామాల్లో సర్వే చేసి జాబితా సిద్ధంగా ఉంచాలని అనంతరం కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో నమోదు సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో ప్రైవేటుకు వెళ్తున్న వారికి నచ్చజెప్పి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని సూచించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నాయని వాటిలో చేర్పించడానికి అందరూ సహకరించాలన్నారు.

ఏపీఎం ముగ్దుమ్ అలీ మాట్లాడుతూ ఉల్లాస కార్యక్రమాన్ని పట్టుదలతో అంకితభావంతో పనిచేసే కుకునూరుపల్లి మండలాన్ని ఆదర్శంగా నిలవాలని సూచించారు. సమాజంలో చదువుకుంటేనే గుర్తింపు ఉంటుందన్నారు అందుకోసం అందరిని చదివించే బాధ్యత తీసుకోవాలన్నారు ఈ సందర్భంగా కుల్లాస్ యాప్ ను మహిళా సంఘాల మహిళలకు డౌన్లోడ్ చేపించారు అలాగే సర్వే ఫామ్ లను అందజేశారు.

కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఅర్పి సంతోష్,మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి తరిమేద్దాం

## : మునిపల్లి పీహెచ్ సీ డాక్టర్ సంధ్యారాణి



మునిపల్లి సూర్య మేజార్ న్యూస్ః డెంగ్యూ మహమ్మారిని తరిమికొడదామని మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంధ్యారాణి పేర్కొన్నారు. మునిపల్లి ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి, ఏఎన్ఎం లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ నర్సింలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా విద్యాభివృద్ధికి కృషి చేయాలి

## : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో విద్యాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన దిశా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతి పై సమీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి అనేది ఒక సామాజిక బాధ్యత అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాయని ప్రజలు ప్రజా ప్రతినిధులు అందరూ ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని జిల్లాల విద్యాభివృద్ధి కృషి చేయాలని అన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రజలు అధికంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.




కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన క్యాటిల్ షెడ్స్ ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు.

ఎంపీ లాడ్స్ నుండి మంజూరు చేయించిన 44 పనులు త్వరగా పూర్తిచేసి వివరాలు అందించాలని అన్నారు. 16, 17 వ లోక్ సభల ఎంపీ నిధుల ద్వారా మంజూరై పూర్తికాని పనులు మరియు నిధుల వివరాలను అందించాలని అన్నారు. తొగుట మండలంలో ఇరిగేషన్ కాలువల తవ్వకం వలన వచ్చిన మట్టి మరియు రాళ్ళను ప్రజల ఉపయోగం కోసం కొంత రు-సుముతో ఇవ్వాలన్నారు. ఎన్సాన్ పల్లిలో రైతులకు వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా జాతీయ రహదారి 765 డిజి పై 5 వెంటల్స్ తో ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నామని అలాగే లైబ్రరీ నుండి రంగదాంపల్లి ఊరు చివరి వరకు పిల్లర్స్ తో కూడిన ఫ్లై ఓవర్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వ%శీ% అనుమతి ఇచ్చిందని తెలిపారు. అలాగే సూర్యపేట సిరిసిల్ల రహదారిని దుద్దెడ నుండి రాజీవ్ రహదారి వెంట మనం చేపట్టి సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ మీదుగా వెళ్లేలా ప్రణాళికలు వేయాలని అధికారులకు సూచించారు. మెదక్ ఎలుకతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా ఓపెన్ డ్రైన్లపై మూతలు ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా రెండు వరసల మొక్కలు నాటాలని అన్నారు. దివ్యాంగుల ఉపకరణాలను పంపిణీ చేయడానికి ప్రత్యేక క్యాంపులు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా కళాశాలల విద్యార్థులతో జూన్ రెండవ వారంలో సమావేశం నిర్వహించి కౌన్సిలింగ్ కల్పించాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పండ్లు, పువ్వులు, నీడనిచ్చే మొక్కలను ఈజిఎస్ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పెద్ద మొత్తంలో నాటాలని అన్నారు. దుబ్బాకలో న్యాక్ వారి సహకారంతో ప్రజలు విదేశాలలో కూడా ఉపాధి పొందేలా ప్లంబింగ్, ఎలక్ట్రిషన్, మేషన్, ట్విట్టర్ తదితర కోర్సులలో ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని తేన్నారు. హర్ ఘర్ సూర్య యోజన పథకం కింద దుద్దెడ గ్రామాన్ని తీసుకొని సోలార్ విద్యుత్ అందించాలని




అన్నాడు. నిర్మాణం పూర్తయి పెండింగ్లో ఉన్న జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా లబ్ధిదారులకు అందించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను అందించాలని అన్నారు. లూజ్ విద్యుత్ లైన్లను సరిచేయాలని, జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో కొత్త ట్రాన్స్ఫార్మర్లను బిగించాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ క్వాలిఫై లేని డాక్టర్లను కలిగి ఉంది పర్మిషన్ లేని ఆసుపత్రులను సీజ్ చేసి కేసులో నమోదు చేయాలని, అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో ప్రైస్ చార్ట్ పెట్టాలని అన్నారు. జిల్లాలో వచ్చే సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యాశాఖ అధికారులు ప్రణాళిక బద్ధంగా విద్యాభదన చేయాలని అన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ పై చదువులకు వెళ్లేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ ల ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. మల్లన్న సాగర్ ఎఫెక్టెడ్ విలేజ్ తుక్కాపూర్ లో ఓహెచ్ఎస్ఆర్ నిర్మించి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి అందరికీ త్వరగా లోన్ సాంక్షన్ అయ్యేలా చూడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి. ఎంఎల్సీలు సి. అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మండల పరిధిలోని జుక్కల్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లను మంజూరు చేసిన సందర్భంగా శుక్రవారం జుక్కల్ గ్రామ తండలో చోట్ రామ్ నాయక్ మరియు రాములు నాయక్, గణపతి, మున్య నాయక్ నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇండ్లను పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి గణపతి నాయక్, రాములు నాయక్ గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిరక్షరాస్యత గల మహిళలకు నైపుణ్యత కల్పించాడనికి చక్కటి అవకాశం

**- నవభారత్ సాక్షరత పై అవగాహణ.సమావేశంలో**

**: చిన్న శంకరంపేట ఎంపీడీవో దామోదర్.**

చిన్నశంకరంపేట: మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని నిరక్ష రాస్యతా గల మహిళలకు జీవననైపుణ్యత ను పెంచేందుకు నవ భారత సాక్షరత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చిన్న శంకరంపేట మండల ఎంపీడీఓ దామోదర్ తెలిపారు శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నవభారత సాక్షరత నిర్వహణ కమిటీ అవగాహన సమావేశం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థి దశ లో పాఠశాల లో చదువుకునే అవకాశం కోల్పోయిన 15 సంవత్సరాల వయసు దాటిన వయోజన నిరక్షరాశులకు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక అక్షరాస్యత ప్రాథమిక విద్యతో పాటు వారి జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి నిరంతర విద్యను అందించడమే ఉల్లాస లక్షణమని అన్నారు ఎంఈఓ పుష్పవేణి మాట్లాడుతూ, మహిళా గ్రూపులలో ఉన్నవారింటికి వెళ్లి అక్షరాశులు నిరక్ష రా సులను గుర్తించి గుర్తించిన వారి పేర్లను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని సర్వే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాని కి జిల్లా నోడల్ అధికారిగా డీఈవో రాధా కిషన్, మండల్ నోడల్ అధికారిగా పుష్ప వేణి, క్లస్టర్ అధికారిగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు.

# రెవెన్యూ సేవల్లో పారదర్శకత వేగాన్ని పెంచేందుకు చర్యలు :: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



కొండాపూర్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియ ,విధానాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భూమి సంబంధిత సర్టిఫికెట్లు, రికార్డులు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యం అని అన్నారు . ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారిపై ఉందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు భూభారతి రెవెన్యూ టీం లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల స్థాయిలో రెవెన్యూ సేవల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. దభూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు . క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి చట్టం అమలులో ఏదైనా అలసత్వం ఉండకూడదని, పటిష్ఠంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, దుర్వినియోగాలను గుర్తించేందుకు మండల సర్వే టీమ్‌లు యాక్టివ్‌గా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల జాబితాను సిద్ధం చేయాలనీ అన్నారు . భూభారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాల ను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, ఉప తహసిల్దార్. మద్రి ప్రదీప్. ఆర్ఐ రాజు. రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

రామాయపేట మేజర్ న్యూస్ రామాయంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని వినియోగించుకున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు దైనందిన జీవితంలో పాటించాల్సిన నియమాల గురించి తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ రకాల విషయాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. యోగ, చిత్రలేఖనం






మరియు క్రీడల వల్ల భవిష్యత్తులో కలిగే ఉపయోగాలను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పిటిఐ లు మల్లేశం, కవిత, యోగ శిక్షకులు భరత్, డ్రాయింగ్ టీచర్ యాదమ్మలను అభినందించారు. శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, నోట్ బుక్స్ మరియు స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎంఐఎస్ సంతోష్, ఉపాధ్యాయులు రాధిక, జయ పాల్గొన్నారు.

# శివంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

## మాధురి , అదనపు కలెక్టర్ (రెవిన్యూ)



పుల్కల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి మండల పరిధిలోని శివంపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి, కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సదుపాయాలు, గోనే సంచుల లభ్యత, ధాన్యం నిల్వ పరిస్థితులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.ఎ.సి.ఎస్ సిబ్బంది కి నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు . రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని, ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పరిశీలించి మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు . ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు . లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. తదుపరి అదనపు కలెక్టర్ మాధురి శివంపేటలోని సాయి వీరభద్ర రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఆన్లోడింగ్ పాయింట్స్ ఏర్పాటుచేసి వచ్చిన లారీలను వెనువెంటనే ఖాళీచేసి కొనుగోలు కేంద్రాలకు పంపించాలని రైస్ మిల్లర్లకు సూచించారు . వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తడిసిన ధాన్యాన్నికేంద్రాలనుడి తరలించేవిధంగా వాహనాలు వెంటనే పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , సంబంధిత అధికారులు , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక పోరాట సమితి పదో వార్షికోత్సవ కార్యక్రమం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ బాంబే టాకీస్ నందు ఈ నెల 15వ తేదీ నాడు కార్మిక పోరాట సమితి కేవీఎస్ పదవ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథిగా కార్మిక పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని కెపిఎస్ జెండాను ఆవిష్కరించి కెపిఎస్ కార్మిక సోదరుల సమక్షంలో పదో వార్షికోత్సవమును, కార్మికుల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ లో గత 30 సంవత్సరాల నుండి మన గ్రూపును కాపాడుకుంటున్న కార్మిక సోదరులకు పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ మన ఎంఆర్ఎఫ్ లో 30 సంవత్సరాలనుండి ఎన్నో ఎన్నికలలో పాల్గొన్న మనకు కార్మిక సోదరులు, మనకు కార్మిక సోదరులు ఆదరించి ఎన్నోసార్లు గెలిపించడం జరిగినది వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్మికులకు సేవ చేయడం జరిగినది, కెపిఎస్ పది సంవత్సరాల నుండి కెపిఎస్ కార్మిక సోదరులకు ఘనంగా దినదిన అభివృద్ధి చెందినది మన ఎంఆర్ఎఫ్ లో ఈ నెల 28వ తేదీ బుధవారము నాడు ఎంఆర్ఎఫ్ లో జరిగే కార్మిక ఎన్నికలలో కార్మిక సోదరులు ప్రతి ఒక్కరూ శ్రమించి కెపిఎస్ గెలుపు కొరకు కష్టపడి పనిచేయాలని మన కార్మిక పోరాట సమితి కేపీఎస్ ను గెలిపించాలని పులి గుర్తుపై ఓటు వేసి అత్యధిక



మెజారిటీతో గెలిపించాలని అధ్యక్షులు కెపిఎస్ కార్మిక సోదరులకు, కార్యకర్తలను కోరడము జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో కెపిఎస్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి మల్లేశం,విష్ణు, నారాయణ,శివరాం,విట్టల్,జనార్ధన్,కృష్ణ, అంజన్న, ఆరిఫ్, శ్రీనివాసరాజ్, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్, విజయ ప్రకాష్, విష్ణువర్ధన్ రెడ్డి, సిద్ధి రాములు,రియాజ్, రాజయ్య, స్వామి, కుమార్, నజీర్, మరియు కార్మిక పోరాట సమితి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్వెల్లి లో బడిబాట కార్యక్రమం

వట్టిపల్లి .సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరివెల్లి లో బడిబాట కార్యక్రమం నిర్వహించినారు. ప్రధానోపాధ్యాయులు పి నాగిరెడ్డి, అధ్యాపక బృందం అందరూ కలిసి ఇంటింటికి తిరుగుతూ ,మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ఉంటాయని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐఐటీలో చదువుకునే అవకాశం ఉంటుందని తల్లిదండ్రులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు నాగిరెడ్డి తో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.



# నిజాంపేట లో బడి బాట కార్యక్రమం



రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.జ్ఞానమాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫామ్, ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు.పదవ తరగతి ఫలితాలలో 100కు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు అందుకున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుకె శ్రీనివాస్ చారి, మ.దేవయ్య, సిఆర్పి రాజు,రోజా,వెంకటస్వామి,జూనియర్ అసిస్టెంట్ ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

# కాసింపూర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ గ్రామంలో అంతర్గత రోడ్లు బాగోలేనందున 5 లక్షల వ్యయంతో శుక్రవారం గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కుగ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు నీలం కనకరాజు,కుంటకనకరాజు, దావీద్,ప్రశాంత్,మధు, రవి,స్వామి,కొమురయ్య, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కోనాపూర్ లో నందు బుచ్చిరెడ్డి గారికి 10,500 చెక్కు అందజేయడం జరిగిందిని సిద్దరాములు తెలిపారు ఈ సుందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి సిద్ధిరాములు పిఎసిఎస్ డైరెక్టర్ నందు మైపాల్ రెడ్డి గడ్డం సురేష్ నందు రాజిరెడ్డి నందు నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏఎస్ రావు నగర్ మైదానంలో కళాసిల్క్స్ మేళ వస్త్ర ప్రదర్శన ఏర్పాటు

- చేనేత వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న కళా సిల్క్స్ మేళ... - మగువల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు





కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ మైదానంలో ఏర్పాటు చేసిన కళాసిల్క్స్ మేళ వస్త్ర ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 62 మంది హస్త కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువులు ఇక్కడ లభ్యమవుతాయి. కొండపల్లి బొమ్మలు,ఏటి కొప్పక ప్రతిమలు, ఆకర్షణీయమైన ముత్యాల దండలు,మగువల మనసు దోచే కళాత్మకమైన అభరణాలు,గృహాలను అందంగా అలంకరించుకు నేందుకు వివిధ రకాల గృహోపకరణాలు, లెదర్, జూట్ బ్యాగ్లు,వివిధరకాల ఆయుర్వేద ఔషధాలు, స్వచ్ఛమైన సాండిల్ అగర్బత్తిలతో ఎన్నో రకాల వస్తువులు ఇక్కడ అందుబాటులో ఉంచారు. వస్త్ర ప్రియులకు నాణ్యమైన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువలను అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు దొరుకుతాయని కళా సిల్క్స్ మేళ నిర్వాహకులు వికాస్ జైన్ తెలిపారు.వినియోగ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సామాన్య,మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఉండే ఈ మేళాలో దేశంలోని పేరెన్నిక గల ప్రాంతాల నుండి నేరుగా చేనేత కార్మికులు తయారు చేసిన మన్నిక గల వస్త్రాలను అందిస్తారని చెప్పారు.ఈ మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్,హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్,లినెన్ శారీస్,కలంకారీ శారీస్,బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్,డిజైనరీ బ్లౌజెస్,లక్నో చికాన్,బనారస్ శారీస్,ఖాదీ మెటీరి యల్, వన్రామ్ గోల్డ్ జ్యువెల్ల రీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు వినియోగ దారులకు సరసమైన ధరలకే అందుబాటులో ఉన్నాయన్నా రు. నాణ్యమైన చేనేత వస్త్రాలను ఆదరించి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు

చేతి వృత్తిదారులకు ప్రోత్సహిద్దాం
చేతి వృత్తులు, హైండ్లూమ్ వస్త్రాలు, హస్తకళకారులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కళాసిల్క్స్ వస్త్ర ప్రదర్శన నిర్వహకుడు వికాస్ జేన్ చెప్పారు. అంతరించి పోతున్న మన కళలను ఆదరించేందుకు మనమం దరం చేతి వృత్తి, హస్తకళ చేనేత వస్తువులను వినియో గిస్తేనే మనం వారిని ప్రోత్స హించినట్టు అవుతుంద న్నారు.
చేనేత హస్త కళలను ప్రభుత్వం ప్రోత్సహం అవశ్యం: కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్







చేనేత హస్త కళలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. ఎఎస్ రావు నగర్ సొసైటి గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కళాసిల్క్ చేనేత హస్తకళల ప్రదర్శనను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేత హస్తకళాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి ప్రదర్శన ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఇందులో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల కళాకారులు తయారు చేసిన కళారూపా లను ఇందులో ప్రదర్శించడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.
చేనేత హస్తకళలను ప్రజలు ఆదరించాలి: పత్తి కుమార్
చేనేత హస్తకళలను ప్రజలు ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పత్తి కుమార్ కోరారు. ఏ ఎస్ రావు నగర్ సొసైటి గ్రౌండ్లో కళాసిల్క్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ ప్రదర్శనను ఆయన సందర్శించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా చేనేత హస్త కళలను నూతనంగా రూపొందించడం అభినందనీయమన్నారు. చేనేత వస్త్రాలను ప్రజలు వినియోగించి, ఆదరించాలన్నారు.

# జగద్గురువుల జయంతి వేడుకలు..



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంలో శ్రీవాణి మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో జగద్గురువుల జయంతి ఉత్సవాలు త్యాగరాయగానసభలో నిర్వహించారు. వై.శ్రీనివాస్ యాదవ్ నిర్వహణలో ఈ కార్యక్రమాన్నినిర్వహించారు.ఆధ్యాత్మికవేత్తలు-సందుగుల రాఘవాచార్యులు, ఆచార్య డా.పులిగడ్డ హనుమంతరాయశర్మ, డా.నర్రా సుఖేందర్ రెడ్డి డీఆర్డీవో శాస్త్రవేత్త వీరబ్రహ్మాన్ని ఈ సందర్భంగా ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో నాగనందిని, ఎన్.సీతారత్నం-సంగీతంతో పాటు బాలల సంప్రదాయ నృత్యాలు అలరించాయి.

## సాహెబ్నగర్లో వైభవంగా జరిగిన శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతర మహోత్సవం పెద్ద ఎత్తున పాల్గొన్న భక్త జనం





వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్నగర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న జాతర మహోత్సవంలో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఏదైనా పూజా కార్యక్రమములు, అన్నదాన కార్యక్రమములు, హోమములు ఏ ఇతర కార్యక్రమాలు చేయదలచిన నిర్వాహకులు 30 రోజుల ముందుగా దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమీషనర్ రంగారెడ్డి జిల్లా వారి అనుమతులు తీసుకొనిన తరువాత ఆలయంలో అట్టి కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వాహక అధికారి మురళీకృష్ణ తెలిపారు.

# యుఎస్లో సృజనాత్మక కెరీర్ను ప్రారంభించాలా : ఓ,పి వీసా కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..



హైదరాబాద్, మేజర్ న్యూస్ : అమెరికన్ సృజనాత్మక పరిశ్రమ ప్రపంచ ఆలోచనలకు విభిన్న స్వరాలకు విలువ ఇస్తుంది. కానీ ప్రతిభ ఒక్కటి మాత్రమే సరిపోదు. చట్టబద్ధంగా పనిచేయడానికి మీకు సరైన వీసా కూడా అవసరం. మీకు ఓ,పి వీసాల నుంచి ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. ఇవి కళలు, వినోదం క్రీడా పరిశ్రమలలోని వ్యక్తుల కోసం రూపొందించబడ్డాయి. గెహిస్ ఇమ్మిగ్రేషన్ ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ అందించిన ఈ గైడ్ మీకు సహాయం చేయనుంది ఓ,పి వీసాల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోండి మీ నేపథ్యానికి ఏది సరిపోతుందో చూడండి.యుఎస్ లో మీ కెరీర్ను ఎలా దరఖాస్తు చేసుకోవాలో ఎలా ప్రారంభించాలో తెలుసుకోండి యుఎస్ లో పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్న కళాకారులు, వినోదకారులు అథ్లెట్లకు ఓ,పి వీసాలు అత్యంత సాధారణ ఎంపికలు అయితే, సృజనాత్మక నిపుణులు వ్యవస్థాపకులు పరిగణించ వలసిన మరో శక్తివంతమైన వీసా విభాగం ఉంది: అది ఎల్- 1 వీసా... ఎల్-1 వీసా అనేది కంపెనీ అంతర్గత బదిలీదారుల కోసం రూపొందించబడినది. యుఎస్ బ్రాంచ్, అనుబంధ సంస్థ,అఫిలియేట్ సంస్థ లేదా మాతృ సంస్థకు బదిలీ చేయబడుతున్న అంతర్జాతీయ కంపెనీల ఉద్యోగుల కోసం రూపొందించబడింది. ఇది ప్రధానంగా ప్రదర్శకుల కోసం ఉద్దేశించబడనప్ప టికీ, ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న కంపెనీలో నిర్వాహక లేదా ప్రత్యేక జ్ఞాన పాత్రలో భాగమైన సృజనాత్మక వ్యాపార యజమానులు, స్టార్టప్ వ్యవస్థాపకులు,మీడియా కార్యనిర్వాహకులు లేదా సాంకేతిక నాయకులకు ఇది ఒక ఆదర్శవంత మైన పరిష్కారం కావచ్చు. మీరు విదేశాలలో సృజనాత్మక వ్యాపారాన్ని కలిగి ఉంటే లేదా దాని కోసం పనిచేస్తుంటే,అది చలనచిత్ర నిర్మాణం, డిజిటల్ కంటెంట్,యానిమేషన్, ప్రకటనలు, ఫ్యాషన్ లేదా డిజైన్లో అయిన యుఎస్ లోకి కార్యకలాపాలను విస్తరించాలని యోచిస్తున్నట్లయితే, ఎల్ -1 వీసా మిమ్మల్ని అలా చేయడానికి అనుమతిస్తుంది. ఇది యుఎస్ లో కొత్త కార్యాలయాన్ని స్థాపించడానికి చట్టబద్ధం గా అక్కడ నివసిస్తూ, పనిచేస్తూ కార్యకలాపాలను నిర్వహించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. మేము ఎలా సహాయం చేస్తాము చాలా మంది దరఖాస్తుదారులు తమ అసాధారణ సామర్థ్యాన్ని లేదా అంతర్జాతీయ గుర్తింపును నిరూపించు కోవడానికి కష్టపడుతున్నారు. అవార్డులు, నిపుణుల లేఖలు మీడియా కవరేజ్ వంటి బలమైన ఆధారాలను సేకరించడం ద్వారా మేము సహాయం చేస్తాము. మరొక సాధారణ సమస్య సరైన యుఎస్ పిటిషనర్ను కనుగొనడం.ఏజెంట్, యజమాని లేదా స్పాన్సర్ అయినా. చెల్లుబాటు అయ్యే సమ్మతి సంబంధాన్ని ఏర్పాటు చేయడంలో మేము మీకు మార్గనిర్దేశం చేస్తాము. మీరు ఈవెంట్లు లేదా ప్రదర్శనల కోసం కఠినమైన గడువులతో పనిచేస్తుంటే, వేగవంత మైన ఫైలింగ్ల ద్వారా మేము మీకు మద్దతు ఇస్తాము మీరు ట్రాక్లో ఉండటానికి సహాయం చేస్తాము.సరైన పత్రాలు లేకపోవటం, బలహీనమైన పత్రాలు మీ కేసును దెబ్బతీస్తాయి. కాబట్టి మేము ప్రతిదీ జాగ్రత్తగా నిర్వహించడానికి సమీక్షించడానికి సహాయం చేస్తాము. యూఎస్ సి ఐ ఎస్ సాక్ష్యం కోసం అభ్యర్థన జారీ చేస్తే, మీ పిటిషన్ను బలోపేతం చేయడానికి అన్ని సమస్యలను పరిష్కరించడానికి మేము స్పష్టంగా సమర్థవంతంగా స్పందిస్తాము.యుఎస్ సృజనాత్మక పరిశ్రమ అంతులేని అవకాశాలను అందిస్తుంది, కానీ సరైన వీసాను పొందడం మొదటి అతి ముఖ్యమైన దశ, సరైన చట్టపరమైన మద్దతుతో, మీరు యుఎస్లో మీ కళాత్మక,అథ్లెటిక్ లేదా ప్రదర్శన వృత్తిని నమ్మకం గా ప్రారంభించవచ్చు. గెహిస్ ఇమ్మిగ్రేషన్ అంతర్జాతీయ లీగల్ సర్వీసెస్ ప్రతి అడుగులోనూ మీ విశ్వసనీయ మార్గదర్శిగా ఉండనివ్వండి.

## తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానంపై రాష్ట్ర సమాలోచన సదస్సు



ముషీరాబాద్ మేజ ర్ న్యూస్ :తెలంగాణ కళాకారుల పట్ల, సమగ్ర సాంస్కృతిక విధానం పైన బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యారని రాష్ట్ర సమాలోచన సదస్సు తీవ్రంగా దుయ్యబట్టారు తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం పై రాష్ట్ర సమాలోచన సదస్సు

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భూపతి వెంకటేశ్వర్లు మురళీధర్ దేశ్పాండే అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ జానపద పరిశోధకులు జయధీర్ తిరుమలరావుబీకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బెల్లయ్య నాయక్ ప్రముఖ కళల విశ్లేషకులు అంబటి సురేంద్ర రాజు
మాజీ యం ఏల్ ఎ కటకం మృత్యుంజయ ప్రముఖ రచయిత విమల ప్రముఖ దర్శకుడు చంద్రశేఖర్ ప్రముఖ నటుడు నాటక రంగం దంచనాల శ్రీనివాస్ ప్రజానాట్యమండలి కళాకారులు ప్రజా సాంస్కృతిక కేంద్రం కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతిక కార్యకర్తలు ఈ సదస్సు లో పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియ ,విధానాలను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భూమి సంబంధిత సర్టిఫికెట్లు, రికార్డులు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యం అని అన్నారు . ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారిపై ఉందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు భూభారతి రెవెన్యూ టీం లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల స్థాయిలో రెవెన్యూ సేవల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు.భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు . క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి చట్టం అమలులో ఏదైనా అలసత్వం ఉండకూడదని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, దుర్వినియోగాలను గుర్తించేందుకు మండల సర్వే టీమ్‌లు యాక్టివ్‌గా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల జాబితాను సిద్ధం చేయాలనీ అన్నారు . భూభారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాల ను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, ఇతర రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది

**- ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ - రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**- అకాల వర్షాలకు రైతులు అధైర్య పడొద్దు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

కొండాపూర్ మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోళ్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం రవాణాలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం, జొన్నల కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిర్వహణపై తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో అకాల వర్షాల దృష్ట్యా రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా, నాణ్యత కోల్పోకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తారుపాళాలు (టార్పాలిన్లు), గన్ని సంచులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు, ఐకెపి, శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దిష్ట మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గన్ని సంచులు,టార్పాలిన్లు వంటి అవసరమైన సామగ్రిని ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు.కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యాన్ని తక్షణమే రవాణా చేయాలని, రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ట్రాక్టర్లు, లారీల వినియోగానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తేమ శాతం కొంచెం ఎక్కువగా వున్నా ధాన్యాన్ని తీసుకోవాలని రైస్ మిల్లర్లకు ,డీలర్లకు సూచించారు .

ధాన్యం కొనుగోలు అనంతరం రైతుల ఖాతాలలో నేరుగా డబ్బులు జమయ్యేలా ఆన్‌లైన్‌లో ఖాతా వివరాలు సమర్థవంతంగా నమోదు చేయాలని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తడిసిపోకుండా ధాన్యాన్ని తక్షణమే



తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

రవాణా ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తుగా రవాణా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. అదే కేంద్రంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జొన్నలకు ఏం.ఎస్.పి ద్వారా గిట్టుబాటు ధర రూ.3371 అందిస్తోందని, ఇది మార్కెట్లో రైతులకు వస్తున్న ధరతో పోలిస్తే రూ.1400 అధికమని తెలిపారు. ప్రతి ఎకరాకు 14 క్వింటాళ్ల మేరకు జొన్నలు కొనుగోలు చేస్తున్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, ఆర్‌డీఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్ పతాసిల్దార్ మఱ్రి ప్రదీప్. ఆర్ఐ రాజు. సొసైటీ కార్యదర్శి సిరాజ్. ఆత్మ కమిటీ ఛైర్మన్ ప్రభు. మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి. సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి. పి.ఎ.సి.ఎస్ సిబ్బంది, రైతులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రంగనాథ స్వామి కళ్యాణం మహోత్సవం పాల్గొన్న మంత్రి దామోదర





అందోల్ మేజర్ న్యూస్: భూనీల సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ గా సాగింది.అందోల్ లోని శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి కళ్యాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణంలో పాల్గొన్నారు . వేద పండితుల మంత్రో చరణాల మధ్య జరిగిన కళ్యాణాన్ని వేలాదిమంది భక్తులు హాజరై తిలకించారు. ఈ కళ్యాణాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్క్ ఫైడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి దంపతులు జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించిన భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పూజారులు శాంపతులు ఆలయ కమిటీ సభ్యులు అందోల్ జోగిపేట గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ సాయి కుటుంబానికి ఆర్థిక సాయం

## : అన్నివేళలా అండగా ఉంటాం పోలీస్ శాఖ



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కూల్చారం పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ సాయి కుమార్ సిహెచ్- 1140 29/12/ 2024 వ తేదీన మరణించినారు. సాయి కుమార్ గ భార్య శ్రీమతి కే. శైలజ కి భద్రత ద్వారా విడుదలైన 8 లక్షల రూపాయల ఎక్సగ్రేషియాను చెక్ రూపంగా జిల్లా ఎస్పీ శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దివంగత పోలీస్ అధికారి కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబనికి పోలీస్ శాఖ అండ ఎల్లప్పుడు ఉంటుంది అని అన్నారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన ఇతరా బెనిఫిట్లను తక్షణమే అందేవిదంగా ఏర్పాట్లు గవిస్తున్నామని అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆదనపు ఎస్పీ శ్రీ.ఎస్. మహేందర్ మరియు AO శ్రీమతి. G.మణి మరియు జూనియర్ అసిస్టెంట్ రమేష్ గారు పాల్గొన్నారు.

# సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూ ను నివారించాలి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూ ను నివారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్, ల్యాబ్ టెక్ని టెక్నీషియన్స్ తో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తొలిసారిగా 2010 మే 16 నుండి జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని ప్రారంభించారని వర్షాకాలంలో డెంగ్యూ కేసులు ప్రజలకు ప్రభలే ఆస్కారం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించ డా.నీకి ఈ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.డెంగ్యూ వ్యాధిపై జిల్లాలో ప్రజలను అప్రమత్తం చేస్తూ పరిసరాల పరిశుభ్రత అవగాహన కల్పించాలని తెలిపారు. డెంగ్యూ మరియు ఇతర కీటక జనిత వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జూన్ నెల నుండి ప్రణాళికలు సిద్ధం చేసుకుని అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు , వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు.డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లైతే మీ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, జిల్లా ఆసుపత్రికి వెళ్ళి తగిన వైద్య పరీక్షలు చేసుకుని చికిత్స




చేయించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు డెంగ్యూ జ్వరం రాకుండా ఈ జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలి మరియు దోమల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు- తీసుకోవాలన్నారు.ప్రతి మంగళ, శుక్రవారం డ్రైడే గా, పొడి దినముగా పాటించి నీటి నిలువలు అన్ని శుభ్రపరిచి, ఆరబెట్టి తిరిగి నింపుకోవాలి దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకుందాం- డెంగ్యూని నివారిద్దాం. అని అన్నారు.మాత శిశు మరణాలు తగ్గించేందుకు విశేష కృషి చేయాలని చెప్పారు.అనంతరం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ వాల్ పోస్టర్స్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీత, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డిప్యూటీ డీఎంహెచ్వోలు సృజన, జ్ఞానేశ్వర్, డి.సిహెచ్వోలు డాక్టర్ శివ దయాల్ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.